# కేబుల్, బ్రాడ్‌బ్యాండ్ మార్కెట్లో వేగంగా విస్తరిస్తున్న ఏసిటి

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : తెలంగాణ, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ఏడు లక్షలకు పైగా వినియోగదారులకు బ్రాడ్ బ్యాండ్ సేవలను అందిస్తూ, అత్యంత వేగవంతమైన ఇంటర్నెట్‌ను అందించడంలో మార్గదర్శిగా ఉన్న ఎసిటిలో భాగస్వామిగా ఉన్న ఐవిఎఫ్‌ఎ, టీఎ అసోసియేట్స్ విలువను రూ. 3వేల కోట్లుగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఐవిఎఫ్‌ఏకు చెందిన ప్రమోద్ కాత్రా మాట్లాడుతూ అత్యంత ఆదరాభిమానాలను సంపాదించుకుని, వినియోగదారుల సేవలో, వృత్తిపరంగా అత్యున్నత ప్రమాణాలను నెలకొల్పిన సంస్థను నిర్మించే ఈప్రయాణం తమకెంతో ఆనందాన్నిచ్చిందని చెప్పారు. ఎసిటి గ్రూప్ ఎండి సుందర్‌రాజు మాట్లాడుతూ ఏసిటికి తాము పూర్తిగా నిబద్ధులమై ఉన్నామనీ,దీనిని ఇంకా మరెన్నో నగరాలకు విస్తరింపజేయడంతో పాటు ప్రస్తుతం ఉన్న ప్రాంతాలలో బలోపేతం చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. కాగా, ప్రపంచ స్థాయి సంస్థ టిఏ అసోసియేట్స్ చెప్పుకోదగిన చిన్న వాటాని ఏసిటి సంస్థలో కొనుగోలు చేయడం ద్వారా తన రూ. 1200 కోట్ల పెట్టుబడిని ప్రకటించింది. ఐతే, సుందర్‌రాజుతో కలసి ఐవిఎఫ్‌ఏ అధిక వాటాతో ఏసిటి సంస్థలో కొనసాగుతుంది. ఏసిటి సిఈవో బాలా మల్లాడి మాట్లాడుతూ పరిశ్రమలో అత్యంత బలమైన వృత్తి ప్రమాణాలను తాము కలిగి ఉన్నామనీ, అంతేకాకుండా కేబుల్, బ్రాడ్‌బ్యాండ్ మార్కెట్లలో వేగవంతమైన అభివృద్ధిని సాధిస్తున్నట్లు చెప్పారు.